**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 18.05.2024 సమయం : 1810 గంటలు**

**ముఖ్యాంశాలు**

**1.తెలంగాణ ప్రభుత్వ విజప్తి మేరకు రాష్ట్ర మంత్రివర్గ సమావేశాన్ని నిర్వహించుకోవడానికి భారత ఎన్నికల సంఘం షరతులతో అనుమతించింది.**

**2. జాతీయ ఆనకట్టల భద్రత ప్రాధికారిక సంస్థ ఎస్.డి.ఎస్.ఏ సూచనలను అనుసరించి తెలంగాణ ప్రభుత్వం మేడిగడ్డ బ్యారేజీ మరమ్మత్తులకు ప్రణాళికలను సిద్ధం చేస్తోంది.**

**3. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు మెట్రో రైలు విస్తరణలో భాగంగా, నాగోల్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మెట్రోరైలు మార్గం ఖరారు అయినట్టు హైదరాబాద్ మెట్రో మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.**

**4. హైదరాబాద్ తో సహా తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈ రోజు కూడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తోంది. రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మాదిరి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.**

**CABINET**

- ప్రభుత్వ విజప్తి మేరకు రాష్ట్ర మంత్రివర్గ సమావేశాన్ని నిర్వహించుకోవడానికి భారత ఎన్నికల సంఘం షరతులతో అనుమతించింది. ఎన్నికల సంఘం నుంచి రావాల్సిన అనుమతి జాప్యం కారణంగా నిన్న జరగాల్సిన సమావేశం వాయిదా పడింది. జూన్ 4వ తేదీ వరకు వేచి ఉండలేని, నిర్ణీత సమయంలో

అమలు చేయవలసిన  అత్యవసర అంశాలపైన మాత్రమే ఈ సమావేశంలో నిర్ణయాలు తీసుకోవాలని ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఉమ్మడి రాజధాని అయిన హైదరాబాద్, రైతుల రుణమాఫీ లాంటి అంశాలపై చర్చించవద్దని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

**--DESK**

**ADD CABINET**

-లోక్ సభ ఎన్నికల నిర్వహణ విధుల్లో పాల్గొన్న అధికారులు ఎవరూ రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో పాల్గొనకుండా చూడాలని కూడా ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

**--DESK**

**MEDIGADDA**

-జాతీయ ఆనకట్టల భద్రత ప్రాధికారిక సంస్థ ఎన్.డి.ఎస్.ఏ సూచనలను అనుసరించి తెలంగాణ ప్రభుత్వం మేడిగడ్డ బ్యారేజీ మరమ్మత్తులకు ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ విషయమై నిర్ణయం తీసుకుంటారు. ఈ మరమ్మత్తులతో బ్యారేజీలో నీటిపారుదల అవసరాలకు అనుగుణంగా నీటిని నిలువ చేయడంలో సహాయం లభిస్తోంది. గోదావరిపై నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి కుంగిపోయిన మేడిగడ్డ-సుందిళ్ల బ్యారేజీలు చాలా ముఖ్యమైన నిర్మాణాలని ఎన్.డి.ఎస్.ఏ ఇటీవల సమర్పించిన మధ్యంతర నివేదికలో పేర్కొంది.

**--DESK**

**BIRUFICATION ISSUES**

-రాష్ట్ర విభజన జరిగి పది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఆస్తుల పంపకం, కరెంట్ బిల్లు బకాయిలు లాంటి పలు సమస్యలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఇంకా పరిష్కరం లభించలేదు. ఈ సంవత్సరం జూన్ 2తో రెండు రాష్ట్రాల ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ గడువు ముగుస్తుంది.అయినా ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం 2014లో షెడ్యూలు-9, షెడ్యూలు-10లో పేర్కొన్న వివిధ సంస్థలు, కార్పొరేషన్లు, పలు సమస్యలపై  రెండు రాష్ట్రాల మధ్య ఇంకా ఏకాభిప్రాయం కుదరలేదు. చట్టంలోని 9వ షెడ్యూల్లో 89 ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్లు ఉన్నాయి. 10వ షెడ్యూల్లో 107 శిక్షణ సంస్థలు, కేంద్రాలున్నాయి. విశ్రాంత అధికారిణి షీలా నేతృత్వంలో ఏర్పడిన నిపుణుల కమిటీ షెడ్యూలు-9,10లలో పేర్కొన్న  సంస్థల విభజనకు సూచనలు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. అంతేకాకుండా అనంతరం రెండు రాష్ట్రాలు విద్యుత్ సరఫరా బకాయిల చెల్లింపు విషయమై తర్జనభర్జనలు పడుతున్నాయి. ఇదిలావుండగా..ఉద్యోగుల విభజన కూడా తుది పరిష్కారానికి  నోచుకోని మరొక అంశం. ఈ విషయాలు త్వరలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర మంత్రిమండలిలో చర్చకు రావచ్చని భావిస్తున్నారు.

**--DESK**

**FIFTH PHASE**

-రేపు ఐదో దశ లోక్‌సభ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలలో విస్తరించి ఉన్న 49 నియోజకవర్గాలకు ఈ దశలో ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటి వరకు 23 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 379 పార్లమెంట్ స్థానాలకు నాలుగుదశల్లో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా,ఎటువంటి అడ్డంకులు లేకుండా  ముగిశాయి.

**--NSD**

**FIFTH PHASE**

-రేపు ఐదో దశ లోక్‌సభ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలలో విస్తరించి ఉన్న 49 నియోజకవర్గాలకు ఈ దశలో ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటి వరకు 23 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 379 పార్లమెంట్ స్థానాలకు నాలుగుదశల్లో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా,ఎటువంటి అడ్డంకులు లేకుండా ముగిశాయి.

**--NSD**

**CAMPAIGN**

- ఈ నెల 27న పోలింగ్ జరిగే వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ ఉప ఎన్నికకు 52 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అభ్యర్థుల తరఫున ఆయా పార్టీల నేతలు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఈ నియోజకవర్గంనుంచి 2021లో ఎమ్మెల్సీగా గెలుపొందిన పల్లా రాజేశ్వర్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ నుంచి గెలిచి ఎమ్మెల్సీ పదవీకి రాజీనామా చేయడంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైంది. కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేష్ రెడ్డి, బీజేపీ నుంచి ప్రేమేందర్ రెడ్డిల మధ్య ప్రస్తుత ఉప ఎన్నికలో గట్టి పోటీ నెలకొంది.

--DESK

**KTR**

-శాసనమండలిలో వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల స్థానానికి జరిగే ఉప ఎన్నికల్లో పార్టీ చరిత్రతో పాటు అభ్యర్థుల గుణగణాలను కూడా ఓటర్లు పరిగణలోకి తీసుకోవాలని మాజీ మంత్రి, సిరిసిల్ల బీఆర్ఎస్ శాసనసభ్యుడు కె.తారక రామారావు విజప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులతో యాదాద్రి-భువనగిరి జిల్లా ఆలేరులో తమ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మద్ధతుగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణలో ఇప్పటి వరకు శాసనమండలిలో  పట్టభద్రుల స్థానానికి జరిగిన అన్ని ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ విజయం సాధించిందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం నల్లగొండ జిల్లాకి మూడు వైద్యకళాశాలలను మంజూరు చేసిందని అంతకుముందు ఉమ్మడి జిల్లాలో ఒక్క వైద్యకళాశాల కూడా ఉండేది కాదన్నారు.

--PTC

NVSS PRABHAKAR

- లోక్ సభ ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్లుగా చెలామణి అవుతున్న కాంగ్రెస్, ఇండి కూటమి నాయకులు కొందరు దేశ ప్రజలకు హామీలువ్వడం హాస్యాస్పదంగా ఉందని  తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్ రావు  అన్నారు. ఈ రోజు న్యూఢిల్లీలో మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ..అనేక అంశాలపై  కుంభకోణాలతో ప్రమేయం ఉన్న బెయిల్ పై బయట తిరుగుతున్న నేతలు పలు సమస్యలపై

ఇస్తున్నహామీలను  చూసి దేశంలోని ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన ఎద్దేశా చేశారు.  ప్రస్తుత లోక్ సభ ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధించితీరుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

-MSM

**METRO**

-శంషాబాద్ ఎయిర్ పోర్టుకు మెట్రో రైలు విస్తరణలో భాగంగా నాగోల్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు నిర్మించ తలపెట్టిన  14 కిలోమీటర్ల మెట్రోరైలు మార్గం ఖరారు అయినట్టు హైదరాబాద్ మెట్రో మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఉన్న నాగోల్ స్టేషన్ తో పాటు  ఈ మార్గంలో మరో 13 స్టేషన్లు రానున్నాయని ఆయన తెలిపారు. ఇదిలావుండగా..మెట్రోసేవల పనివేళల్లో మార్పులేదని ఎల్అండ్ టీ మెట్రోరైలు హైదరాబాద్ అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఉన్న పనివేళలు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు యధాతథంగా కొనసాగుతాయని వారు స్పష్టం చేశారు. కాగా.. ప్రయాణికుల సౌకర్యార్థం శుక్రవారాల్లో చివరి రైలు రాత్రి 11గంటలకు బదులుగా 11.45కు సోమవారాల్లో మొదటి రైలు ఉదయం 6 గంటలకు బదులుగా 5.30 నిమిషాలకు  ప్రయోగాత్మకంగా నడపనున్నట్లు తెలిపారు.

**--PN**

**EETELA**

-దేశం సుస్థిరంగా,  ప్రజలు సురక్షితం గా ఉండాలంటే ఎన్నిక ఏదైనా బీజేపీ కే మద్దతు ఇవ్వాలని మాజీ మంత్రి ఈటెల రాజేందర్ కోరారు. శాసన మండలి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి

గెలిపించాలని ఆయన కోరారు. వరంగల్ ఖమ్మం నల్లగొండ జిల్లాల పట్టభద్రుల శాసన మండలి ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా నల్లగొండలో జరిగిన ఆర్ఎస్ ఎస్ దాని అనుబంధ సంఘాల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

-- (PTC)

**CAMPAIGN**

- ఈ నెల 27న పోలింగ్ జరిగే వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ ఉప ఎన్నికకు 52 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అభ్యర్థుల తరఫున ఆయా పార్టీల నేతలు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఈ నియోజకవర్గంనుంచి 2021లో ఎమ్మెల్సీగా గెలుపొందిన పల్లా రాజేశ్వర్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ నుంచి గెలిచి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైంది. కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేష్ రెడ్డి, బీజేపీ నుంచి ప్రేమేందర్ రెడ్డిల మధ్య ప్రస్తుత ఉప ఎన్నికలో గట్టి పోటీ నెలకొంది. ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో సీపీఎం పార్టీ కాంగ్రెస్ కు మద్దతు ప్రకటించింది. కాగా..బీఆర్ఎస్ ఈ స్థానాన్ని నిలబెట్టుకోవడానికి గట్టి ప్రయత్నం చేస్తోంది. తెలంగాణ శాసనమండలి పునరుద్ధరణ తర్వాత బీఆర్ఎస్ అభ్యర్థులే ఈ స్థానాన్ని గెలుస్తున్నారు. మరోవైపు బీజేపీ కూడా ఈ ఉప ఎన్నికపై ప్రత్యేక దృష్టి పెట్టింది. శాసనమండలిలో తన బలం పెంచుకోవడానికి ఈ ఉప ఎన్నికలో ఎలాగైనా గెలవాలనీ ప్రయత్నిస్తోంది.

**--DESK**

**AP STUDENTS**

-తెలంగాణలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంజనీరింగ్ తో పాటు వివిధ ఉన్నత విద్య కోర్సులకు గతంలో మాదిరిగానే ప్రవేశ ప్రక్రియలు జరుగుతాయి. ఆంధ్రప్రదేశ్ కు చెందిన విద్యార్థులు కూడా కన్వీనర్ కోటాలోని స్థానికేతర సీట్లలో ప్రవేశం కోసం పోటీపడవచ్చుననీ ఆయన తెలిపారు. జూన్ 2లోపల రాష్ట్రంలో జారీ చేసే ఎంట్రన్స్ ఎగ్జామ్ నోటిఫికేషన్ విడుదల కాగానే ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు కూడా ప్రవేశాలు లభిస్తాయని తెలంగాణ రాష్ట విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం స్పష్టం చేశారు.

**-DESK**

**RAIN**

-రాష్ట రాజధాని హైదరాబాద్ తో సహా తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈ రోజు కూడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తోంది. హైదరాబాద్ లో చాలా చోట్ల ఈ సాయంత్రం నుంచి వర్షం కురుస్తోంది. రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మాదిరి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 22 తేదీ నాటికి బంగాళాఖాతంలో అల్పపీడన పరిస్థితులు ఏర్పడవచ్చని ఈ నెల 24వ తేదీ నాటికి అది వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇదిలావుండగా..నైరుతి రుతుపవనాలు ఈ రోజు నికోబార్ దీవుల్లోకి ప్రవేశించాయని ఈ నెల 31వ తేదీ నాటికి కేరళను తాకవచ్చని వాతావరణ శాఖ తెలిపింది.

**--PN**

## <u>HEADLINES:</u>